నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

సోమవారం 30 అక్టోబర్ 2023 MONDAY, OCTOBER 30, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES


## మీ ఓటు రైతుబంధుకా.. రాబంధులకా



ధర్మారం: గోపాల్‌రావుపేటలో మంత్రి ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

- కాంగ్రెస్ వస్తే సంక్షోభం
- ఆ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మద్దు
- భవిష్యత్‌ను పణంగా పెట్టుకోవద్దు
- అభివృద్ధిని చూసి ఆలోచించి ఓటేయండి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, ధర్మపురి బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- శాయంపేట, గోపాల్‌రావుపేటలో ముమ్మర ప్రచారం

.. 2లో



### మా కష్టాన్ని గుర్తించిన్రు..

నేను చిన్నప్పటి నుంచి బీడీలు చుడుతున్న. మా కష్టాన్ని గుర్తించి సీఎం కేసీఆర్ పింఛన్ మంజూరు చేసిన్రు. అప్పట్లో వెయ్యి రూపాయలు వచ్చేది. ఇప్పుడు ముఖ్యమంత్రి సారు రూ.2016 చేసిన్రు. ఈ పింఛన్ నాకు, మా ఇంటికి ఎంతో ఆసరైతంది. ఒకప్పుడు నెలంతా బీడీలు చేసినా ఇల్లు గడువక పోయేది. ఇప్పుడు ప్రతిరోజు బీడీలు చేస్తే రూ.100 నుంచి రూ.200 దాకా కూలి గిట్టుబాటవుతంది. దీనికి తోడు పింఛన్ వస్తున్నది. వీటితోటి ఇల్లు గడుస్తంది. బయటి పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండి బీడీలు చడుతున్న. ఆదుకుంటున్న సర్కారుకు రుణపడి ఉంట.

-కోడూరి లావణ్య, బీడీ కార్మికురాలు, (జూలపల్లి)



# బీడీ కార్మికుల్లో జీవనభృతి వెలుగులు



.. 6లో

### నాడు పుర్రె గుర్తుతో ఆగమైన బీడీ పరిశ్రమ

- ఉపాధి లేక కార్మిక కుటుంబాల వస్తులు
- స్వరాష్ట్రంలో ఆదుకున్న బీఆర్‌ఎస్ సర్కారు
- ప్రతి నెలా రూ.2016 పింఛన్
- కొత్తగా టేకేదార్లకు అమలు
- మరో ₹వెయ్యి పెంపునకు సీఎం కేసీఆర్ నిర్ణయం
- వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేస్తామని ఇటీవలే ప్రకటన
- కార్మికులు, టేకేదార్లలో హర్షాతిరేకాలు
- రాష్ట్రంలో జగిత్యాల జిల్లాకే అధిక మేలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1,44,653 మందికి ప్రయోజనం

ఒకనాడు ఓ వెలుగు వెలిగిన బీడీ పరిశ్రమ, సమైక్య రాష్ట్రంలో కుచించుకుపోయింది. ముఖ్యంగా కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం బీడీ కట్టలపై పుర్రెగుర్తు, శవం గుర్తులు ముద్రించి మహిళలకు ఉపాధి లేకుండా చేయడంతో పాటు వేలాది కుటుంబాలను చీకట్లోకి నెట్టేసింది. ఆదాయం లేక ఇల్లు గడవని దుస్థితిలోకి వెళ్లిపోగా, రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ సర్కారు వారికి వెలుగురేఖగా నిలిచింది. పని కంటే ముందుగా సాయం చేయాలని భావించి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే కార్మికులందరికీ జీవన భృతి కింద నెలకు ₹1000 పింఛన్‌ను అమలు చేసి జీవితాల్లో వెలుగులు నింపింది. దానిని 2018 నుంచి రూ.2016కు పెంచడం, కొద్దిరోజులుగా టేకేదారులకు సాయం చేస్తుండడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1,44,653 మందికి లబ్ధి కలుగుతున్నది. అయితే, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మరో ₹వెయ్యి పెంచుతామని ఇటీవలే సీఎం కేసీఆర్ ప్రకటించగా, కార్మికులు, టేకేదార్లు సంబురపడుతున్నారు. తమ జీవితాలకు ఆర్థిక భరోసానిచ్చిన దేవుడు కేసీఆర్ అంటూ కీర్తిస్తున్నారు.

- పెద్దపల్లి, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)

.. 9లో



పెద్దపల్లిలో ప్రచారం చేస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి

## చిచ్చుపెట్టే పార్టీలతో జాగ్రత్త

- పనిచేసే బీఆర్‌ఎస్‌ను ఆదరించండి
- ఆరు గ్యారెంటీలను నమ్మవద్దు
- పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో ఇంటింటా ప్రచారం

.. 9లో

## మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి



గోదావరిఖనిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ టిఫిన్ సెంటర్‌లో పూరీలు వేస్తున్న రామగుండం బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

- మెడికల్ కాలేజీని తెచ్చి కలను నెరవేర్చిన
- కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి
- కేసీఆర్‌ను గెలిపించి హ్యాట్రిక్ సీఎం చేద్దాం
- రామగుండం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్
- గోదావరిఖనిలో ముమ్మర ప్రచారం

.. 9లో



## సైనికుల్లా పనిచేయండి

మంథనిలోని రాజగృహలో పార్టీలో చేరిన పోచమ్మవాడ యువకులతో పుట్ట మధూకర్, పుట్ట శైలజ

- గడప గడపకూ వెళ్లి పథకాలను వివరించండి
- కష్టపడ్డ వారిని కడుపులో పెట్టుకుంటాం
- మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- బీఆర్‌ఎస్‌లోకి పెద్దసంఖ్యలో యువకుల చేరిక
- కాంగ్రెస్ సీనియర్ నేత బర్ల చంద్రమౌళి సైతం..